www.prajaprerana.co.in
RNI : APTEL/26/A3850

# ప్రజా ప్రేరణ న్యూస్

prajaprerana.2026@gmail.com

నిజం | నిష్పక్షపాతం | ప్రజా ప్రేరణ

సంపుటి : 01 | సంచిక : 86 | ప్రకాశం | మంగళవారం 25 -08 -2026 | ప్రకాశం నుంచి ప్రచురణ | పబ్లిసర్ :కుందురు శ్రీనివాసరెడ్డి | పేజిలు: 4 | వెల : 2/-

olume : 01 | Issue : 86 | PRAKASAM | 25 -08-2026 | Publisher : KUNDURU SRINIVASA REDDY | Pages :4 | Rs : 2/-

# ప్రజల నమ్మకమే బలం.. ఆత్మీయతే బంధం..

మార్కాపురం ఎమ్మెల్యే కేపీ నాగార్జున రెడ్డి..● తండ్రి రాజకీయ వారసత్వానికి కొనసాగింపుగా ప్రజా జీవితంలో ప్రత్యేక ముద్ర..● మార్కాపురం ఎమ్మెల్యేగా ఐదేళ్ల సేవ.. ●

కరోనా విపత్కర సమయంలో ప్రజలకు అండగా నిలిచిన తీరు ప్రత్యేకం..●గిద్దలూరు నియోజకవర్గ బాధ్యతల్లోనూ ప్రజా సమస్యలే ప్రాధాన్యంగా ముందుకు సాగుతున్న కేపీ..





**ఏపీ స్టేట్ బ్యూరో / కుందురు శ్రీనివాసరెడ్డి, ఆగష్టు 24, (ప్రజా ప్రేరణ) :**

మార్కాపురం జిల్లా, రాజకీయ కుటుంబంలో జన్మించడం మాత్రమే కాదు.. ఆ వారసత్వాన్ని నిలబెట్టుకోవడం అసలైన సవాలు, తండ్రి సంపాదించిన రాజకీయ పేరు, ప్రాఖ్యతలు, ప్రజలతో ఏర్పడిన అనుబంధాన్ని వారసత్వంగా స్వీకరించి, తనదైన శైలిలో ప్రజా జీవితాన్ని కొనసాగిస్తున్న నాయకుడు కుందురు నాగార్జున రెడ్డి.మార్కాపురం ఎమ్మెల్యేగా ఐదేళ్ల పాటు నియోజకవర్గ ప్రజలకు సేవలందించిన ఆయన, ప్రస్తుతం గిద్దలూరు నియోజకవర్గ ఇంచార్జి బాధ్యతల్లో కొనసాగుతున్నారు. ప్రజలతో సన్నిహిత సంబంధాలు, సమస్యలపై స్పందించే తీరు, కష్టకాలంలో అండగా నిలిచే స్వభావం ఆయన రాజకీయ ప్రస్థానంలో ప్రధానంగా కనిపించే అంశాలు.ముఖ్యంగా కరోనా మహమ్మారి సమయంలో చేపట్టిన సహాయక కార్యక్రమాలు ఆయన రాజకీయ జీవితంలో ప్రత్యేకంగా నిలిచాయి. కేపీ కొండారెడ్డి రాజకీయ వారసత్వం, మార్కాపురం రాజకీయాల్లో కేపీ కొండారెడ్డి పేరు ప్రత్యేక అధ్యాయం. రాజకీయ వ్యూహాల్లో దిట్టగా, సుదీర్ఘ రాజకీయ అనుభవంతో తనదైన ముద్ర వేసుకున్న ఆయన, రాజకీయాల్లో చెరగని గుర్తింపు పొందారు. అలాంటి రాజకీయ కుటుంబం నుంచి వచ్చిన కేపీ నాగార్జున రెడ్డి, తండ్రి వారసత్వాన్ని కొనసాగిస్తూ ప్రజా జీవితంలోకి ప్రవేశించారు. తండ్రి నుంచి వచ్చిన రాజకీయ అనుభవాన్ని ఆధారంగా చేసుకున్నప్పటికీ, తన రాజకీయ ప్రయాణాన్ని తన సొంత శైలిలో మలుచుకున్నారు.ప్రజలను నేరుగా కలవడం, వారి సమస్యలను తెలుసుకోవడం, అవసరమైన సందర్భాల్లో స్పందించడం ద్వారా నియోజకవర్గ స్థాయిలో తనకంటూ ప్రత్యేకతను ఏర్పరుచుకున్నారు..1981లో మార్కాపురంలో జన్మించిన కుందురు నాగార్జున రెడ్డి, కుందురు పెద్ద కొండారెడ్డి, సుబ్బమ్మ దంపతుల కుమారుడు.  ఆయన సతీమణి కల్పనమ్మ.. విదేశాల్లో ఉన్నత విద్యను అభ్యసించిన ఆయన, అమెరికాలోని హ్యూస్టన్ విశ్వవిద్యాలయం నుంచి మాస్టర్ ఆఫ్ సైన్స్ పట్టా పొందారు. అనంతరం స్వదేశానికి తిరిగి వచ్చి విద్యా రంగంలో తన ప్రయాణాన్ని ప్రారంభించారు. 2010లో మాచర్లలోని న్యూటన్ ఇంజనీరింగ్ సంస్థలో డైరెక్టర్‌గా బాధ్యతలు నిర్వహించారు. విద్యా రంగంలో కొనసాగుతూనే ప్రజా జీవితంపై ఆసక్తితో రాజకీయాల వైపు అడుగులు వేశారు.వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీలో చేరి క్రియాశీల రాజకీయాల్లోకి ప్రవేశించారు. 2019 శాసనసభ ఎన్నికల్లో మార్కాపురం నియోజకవర్గం నుంచి వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా పోటీ చేసిన కేపీ నాగార్జున రెడ్డి విజయం సాధించి తొలిసారి శాసనసభలో అడుగుపెట్టారు. ఎమ్మెల్యేగా బాధ్యతలు చేపట్టిన అనంతరం నియోజకవర్గ అభివృద్ధి అంశాలపై దృష్టి పెట్టారు. ప్రజలకు అవసరమైన మౌలిక వసతులు, స్థానిక సమస్యలు, ప్రభుత్వ సంక్షేమ కార్యక్రమాల అమలు వంటి అంశాలపై నియోజకవర్గ స్థాయిలో పర్యటిస్తూ పరిస్థితులను తెలుసుకునే ప్రయత్నం చేశారు. అయితే ఆయన పదవీకాలంలో అత్యంత క్లిష్టమైన దశ కరోనా మహమ్మారి. దేశవ్యాప్తంగా లాక్‌డౌన్ అమలైన సమయంలో సాధారణ ప్రజల జీవనం పూర్తిగా స్తంభించింది. ముఖ్యంగా రోజువారీ కూలీలు, చిరు వ్యాపారులు, నిరుపేద కుటుంబాలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నాయి. కరోనా కాలంలో విస్తృత సహాయక కార్యక్రమాలు చేపట్టిన కేపీ నాగార్జునరెడ్డి. కరోనా మొదటి దశలో ప్రజలు ఇళ్లకే పరిమితమైన సమయంలో ఆహారం, నిత్యావసరాల కొరత అనేక కుటుంబాలను వేధించింది. ఆ పరిస్థితుల్లో మార్కాపురం నియోజకవర్గంలో పలు సహాయక కార్యక్రమాలు చేపట్టారు. లాక్‌డౌన్‌తో ఉపాధి కోల్పోయిన కుటుంబాలకు బియ్యం, పప్పులు, నూనె తదితర నిత్యావసర సరుకులను అందించారు. బయటకు వెళ్లే పరిస్థితి లేని సమయంలో పలు ప్రాంతాల్లో కూరగాయలను పంపిణీ చేశారు. కరోనా వ్యాప్తి నియంత్రణలో భాగంగా మాస్కులు, శానిటైజర్ కిట్లను అందించారు. పట్టణంతో పాటు అన్ని ప్రాంతాల్లో సోడియం హైపోక్లోరైట్ ద్రావణాన్ని పిచికారీ చేయించే చర్యలు చేపట్టారు. కరోనా సమయంలో ప్రభుత్వ సేవలను ప్రజల ఇంటి వద్దకు చేర్చడంలో గ్రామ, వార్డు వాలంటీర్లు కీలకంగా వ్యవహరించారు. అత్యవసర పరిస్థితుల్లో బయట తిరుగుతూ విధులు నిర్వహించిన వారికి నిత్యావసర సరుకులు, రక్షణ సామగ్రిని అందించారు. ప్రజలు భయాందోళనలో ఉన్న సమయంలో స్థానికంగా అవసరమైన సహాయాన్ని సమకూర్చేందుకు చేపట్టిన కార్యక్రమాలు అప్పట్లో చర్చనీయాంశంగా మారాయి. ప్రజాప్రతినిధిగా కష్టకాలంలో ప్రజల మధ్య ఉండాలనే విధానాన్ని ఆయన అనుసరించారనే అభిప్రాయం వ్యక్తమైంది. 2024 ఎన్నికల సమయంలో పార్టీ రాజకీయ సమీకరణాల్లో భాగంగా కేపీ నాగార్జున రెడ్డికి గిద్దలూరు నియోజకవర్గ బాధ్యతలు అప్పగించారు. మార్కాపురం నుంచి గిద్దలూరుకు రాజకీయ ప్రస్థానం మారినా, ప్రజా జీవితాన్ని మాత్రం ఆయన కొనసాగించారు. కొత్త నియోజకవర్గంలో పార్టీ కార్యకర్తలు, నాయకులతో సమన్వయం చేసుకుంటూ ప్రజా సమస్యలపై దృష్టి సారిస్తున్నారు. నియోజకవర్గ సమస్యలను తెలుసుకోవడం, వాటిని వేదికలపై ప్రస్తావించడం, ప్రజలకు అందుబాటులో ఉండటం ద్వారా తన బాధ్యతలను కొనసాగిస్తున్నారు.కేపీ నాగార్జున రెడ్డికి రాజకీయ వారసత్వం బలంగా ఉన్నప్పటికీ, ఆ వారసత్వాన్ని ప్రజల్లో నిలబెట్టుకోవడానికి తన రాజకీయ ప్రస్థానంలో తనదైనా ప్రత్యేక ముద్ర అవసరమైంది. మార్కాపురం ఎమ్మెల్యేగా పనిచేసిన కాలంలో ప్రజలతో ఏర్పడిన అనుబంధం, కరోనా సమయంలో చేసిన సహాయక కార్యక్రమాలు, నియోజకవర్గ అభివృద్ధిపై చూపిన శ్రద్ధ ఆయన రాజకీయ ప్రయాణంలో ప్రస్తావించదగిన అంశాలుగా నిలిచాయి. కేపీ కొండారెడ్డి నుంచి వచ్చిన రాజకీయ వారసత్వానికి తనదైన శైలిని జోడించుకుంటూ కేపీ నాగార్జున రెడ్డి ముందుకు సాగుతున్నారు.ఒకవైపు తండ్రి రాజకీయ అనుభవం నుంచి వచ్చిన పునాది.. మరోవైపు తన రాజకీయ ప్రయాణంలో ఏర్పడిన ప్రజా సంబంధాలు.. ఈ రెండింటినీ కలుపుకుంటూ ఆయన ప్రస్థానం కొనసాగుతోంది.ప్రజల మధ్య ఉండే నాయకత్వం..కష్టకాలంలో అండగా నిలిచే స్వభావం.. రాజకీయ వారసత్వాన్ని కొనసాగించే పట్టుదల.. ఇవే కేపీ నాగార్జున రెడ్డి రాజకీయ ప్రస్థానానికి ప్రధాన బలాలుగా నిలుస్తున్నాయి.

RNI : APTEL/26/A3850
ప్రజా ప్రేరణ న్యూస్
మంగళవారం 25- 08-26

# పలు వివాహ వేడుకల్లో కేపీ నాగార్జునరెడ్డి..





**ఏపీ స్టేట్ బ్యూరో / కుందురు. శ్రీనివాసరెడ్డి, ఆగష్టు 24, (ప్రజా ప్రేరణ) :**

బేస్తవారిపేట: మండలంలోని ఖాజీపురం గ్రామంలో జరిగిన సూరం వారి వివాహ మహోత్సవానికి మార్కాపురం మాజీ శాసనసభ్యుడు, గిద్దలూరు నియోజకవర్గ వైఎస్సార్‌సీపీ బాధ్యుడు కేపీ నాగార్జునరెడ్డి హాజరయ్యారు.వివాహ వేడుకలో పాల్గొన్న ఆయన వధూవరులను ఆశీర్వదించి, నూతన దాంపత్య జీవితం సుఖసంతోషాలతో సాగాలని ఆకాంక్షించారు.కుటుంబ సభ్యులు, బంధువులు, గ్రామ ప్రముఖులతో కలిసి వివాహ కార్యక్రమంలో పాల్గొన్న కేపీ నాగార్జునరెడ్డికి నిర్వాహకులు ఆత్మీయంగా స్వాగతం పలికారు. వధూవరులను ఆశీర్వదించిన అనంతరం కుటుంబ సభ్యులతో మాట్లాడి శుభాకాంక్షలు తెలిపారు.మార్కాపురం మండలం, కొండేపల్లి గ్రామంలో నల్లబోతుల వెంకటేశ్వర్లు కుమార్తె వివాహానికి కూడా కేపీ నాగార్జునరెడ్డి హాజరయ్యారు.వివాహ వేడుకలో పాల్గొని వధూవరులను ఆశీర్వదించారు. నూతన దంపతులు పరస్పర అవగాహనతో, ఆనందంగా జీవించాలని ఆకాంక్షించారు.ఈ సందర్భంగా కుటుంబ సభ్యులు, బంధువులు, గ్రామస్తులతో ఆయన ఆత్మీయంగా మాట్లాడారు. వివాహ వేడుకల్లో పాల్గొని నూతన దంపతులను ఆశీర్వదించడం ద్వారా కుటుంబాలతో తన అనుబంధాన్ని కొనసాగించారు. బేస్తవారిపేట, మార్కాపురం మండలాల్లో జరిగిన రెండు వివాహ కార్యక్రమాలకు ఒకే రోజు హాజరై వధూవరులను ఆశీర్వదించడంతో ఆయా కుటుంబ సభ్యులు సంతోషం వ్యక్తం చేశారు.6

# కారుమూరి అరెస్టు కక్ష సాధింపు రాజకీయాలకు పరాకాష్ట..




- బలమైన బీసీ నాయకుడి ప్రతిష్ఠను దెబ్బతీసే కుట్ర..
- కుటుంబాన్ని లక్ష్యంగా చేసుకుని వేధించడం సరికాదు..
- మద్యం విక్రయాల్లో అక్రమాలపై ప్రభుత్వం సమాధానం చెప్పాలి..
- అరెస్టులతో నాయకులను భయపెట్టలేరు..
- యర్రగొండపాలెం ఎమ్మెల్యే తాటిపర్తి చంద్రశేఖర్ ధ్వజం..

**ఏపీ స్టేట్ బ్యూరో / కుందురు శ్రీనివాసరెడ్డి, ఆగష్టు 24, (ప్రజా ప్రేరణ) :**

మాజీ మంత్రి, వైఎస్సార్‌సీపీ సీనియర్ నాయకుడు కారుమూరి నాగేశ్వరరావు అరెస్టును యర్రగొండపాలెం నియోజకవర్గ ఎమ్మెల్యే తాటిపర్తి చంద్రశేఖర్ తీవ్రంగా ఖండించారు. కారుమూరి నాగేశ్వరరావు కుటుంబాన్ని లక్ష్యంగా చేసుకుని రాజకీయ కక్ష సాధింపులకు పాల్పడటం సరికాదని స్పష్టం చేశారు. ఎలాంటి అవినీతి మరకలు లేని కారుమూరి నాగేశ్వరరావుపై ఆరోపణలు మోపి, బలమైన బీసీ నాయకుడి ప్రతిష్ఠను దెబ్బతీయాలని చంద్రబాబు ప్రభుత్వం ప్రయత్నిస్తోందని ఆరోపించారు.ఈ సందర్భంగా తాటిపర్తి చంద్రశేఖర్ మాట్లాడుతూ, వైఎస్సార్‌సీపీ నాయకులను ఒక్కొక్కరినీ లక్ష్యంగా చేసుకుని అరెస్టులతో భయపెట్టాలని చూస్తే ప్రజలు చూస్తూ ఊరుకోరని హెచ్చరించారు. రాజకీయ కక్ష సాధింపులతో ప్రజల కోసం పోరాడే నాయకత్వాన్ని అణచివేయడం సాధ్యం కాదన్నారు. ఇటువంటి చర్యలు నాయకులను మరింత బలంగా ప్రజల్లోకి తీసుకెళ్తాయని పేర్కొన్నారు.కారుమూరి నాగేశ్వరరావు కుటుంబాన్ని లక్ష్యంగా చేసుకుని కేసులు, అరెస్టులతో వేధింపులకు పాల్పడటం అనైతికమని తాటిపర్తి చంద్రశేఖర్ అన్నారు. రాజకీయంగా ఎదుర్కోలేక కేసుల పేరుతో ఇబ్బందులకు గురిచేయడం ప్రజాస్వామ్యానికి మంచిది కాదన్నారు. బలమైన బీసీ నాయకుడిగా ప్రజల్లో ఉన్న కారుమూరి నాగేశ్వరరావు ప్రతిష్ఠను దెబ్బతీయాలనే ఉద్దేశంతోనే ఈ చర్యలు జరుగుతున్నాయని ఆరోపించారు.గత ప్రభుత్వ హయాంలో మద్యం విక్రయాల్లో గరిష్ఠ చిల్లర ధర విధానం అమలులో ఉండేదని తాటిపర్తి చంద్రశేఖర్ పేర్కొన్నారు.ప్రస్తుతం గరిష్ఠ చిల్లర ధర కంటే అధిక ధరలకు మద్యం విక్రయాలు జరుగుతున్నా ప్రభుత్వం ఎందుకు చర్యలు తీసుకోవడం లేదని ప్రశ్నించారు. మద్యం విక్రయాల్లో నిజంగా అక్రమాలు జరుగుతున్నాయంటే వాటిపై సమగ్రంగా దర్యాప్తు చేయాలని, రాజకీయ కక్షతో ఒక వ్యక్తిని లక్ష్యంగా చేసుకుని చర్యలు తీసుకోవడం తగదని అన్నారు.వైఎస్సార్‌సీపీలోని బలమైన బీసీ నాయకులను ఒక్కొక్కరినీ లక్ష్యంగా చేసుకుని అరెస్టులు చేయడం ద్వారా భయపెట్టాలని చూస్తున్నారని తాటిపర్తి చంద్రశేఖర్ విమర్శించారు. నాయకులను అరెస్టు చేసినంత మాత్రాన ప్రజల కోసం వారి పోరాటాన్ని ఆపలేరని స్పష్టం చేశారు. కక్ష సాధింపు రాజకీయాలతో నాయకత్వాన్ని అణచివేయాలని చూస్తే అది సాధ్యం కాదన్నారు.ప్రజా సమస్యలపై నిరంతరం పోరాడే నాయకులకు ప్రజల మద్దతు ఉంటుందని, అరెస్టులు, కేసులతో వారిని వెనక్కి తగ్గించలేరని పేర్కొన్నారు. కారుమూరి నాగేశ్వరరావు అరెస్టును వైఎస్సార్‌సీపీ తరఫున తీవ్రంగా ఖండిస్తున్నామని తాటిపర్తి చంద్రశేఖర్ తెలిపారు.

# వివాహ రిసెప్షన్‌కు హాజరైన అన్నా రాంబాబు..

**ఏపీ స్టేట్ బ్యూరో / కుందురు శ్రీనివాసరెడ్డి, ఆగష్టు 24, (ప్రజా ప్రేరణ) :**



మార్కాపురం పట్టణంలోని కొండేపల్లి రోడ్డులో ఉన్న వెంకటేశ్వర కళ్యాణమండపంలో సోమవారం జరిగిన లుంజల మాలకొండయ్య, మార్కాపురం మాజీ మండల పరిషత్ అధ్యక్షుడి కుమార్తె వివాహ స్వాగత కార్యక్రమానికి గిద్దలూరు మాజీ ఎమ్మెల్యే, మార్కాపురం నియోజకవర్గ ఇంచార్జి అన్నా రాంబాబు హాజరయ్యారు.వివాహ వేడుకకు విచ్చేసిన అన్నా రాంబాబు వధూవరులను కలిసి ఆశీర్వదించారు. వారి దాంపత్య జీవితం సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో కొనసాగాలని ఆకాంక్షించారు. అనంతరం కుటుంబ సభ్యులు, బంధువులతో ఆత్మీయంగా మాట్లాడారు.ఈ సందర్భంగా వివాహ వేడుకకు హాజరైన బంధుమిత్రులు, రాజకీయ నాయకులు, స్థానిక ప్రముఖులను అన్నా రాంబాబు పలకరించారు. కుటుంబ సభ్యులతో కొద్దిసేపు ముచ్చటించి, వివాహ వేడుక విశేషాలను అడిగి తెలుసుకున్నారు.అన్నా రాంబాబు వివాహ కార్యక్రమానికి హాజరు కావడంతో కుటుంబ సభ్యులు, బంధువులు, ఆత్మీయులు సంతోషం వ్యక్తం చేశారు. కార్యక్రమం ఆత్మీయ వాతావరణంలో కొనసాగింది.

# వివాహ రిసెప్షన్‌కు హాజరైన కేపీ కొండారెడ్డి..



**ఏపీ స్టేట్ బ్యూరో / కుందురు శ్రీనివాసరెడ్డి, ఆగష్టు 24, (ప్రజా ప్రేరణ) :**

మార్కాపురం పట్టణంలోని కొండేపల్లి రోడ్డులో ఉన్న వెంకటేశ్వర కళ్యాణమండపంలో సోమవారం జరిగిన లుంజల మాలకొండయ్య, మార్కాపురం మాజీ మండల పరిషత్ అధ్యక్షుడి కుమార్తె వివాహ స్వాగత కార్యక్రమానికి ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ పారిశ్రామిక అభివృద్ధి సంస్థ మాజీ చైర్మన్, మార్కాపురం మాజీ ఎమ్మెల్యే కేపీ కొండారెడ్డి హాజరయ్యారు.వివాహ వేడుకకు విచ్చేసిన కేపీ కొండారెడ్డికి కుటుంబ సభ్యులు, బంధువులు, ఆత్మీయులు స్వాగతం పలికారు. అనంతరం వధూవరులను కలిసి ఆశీర్వదించి, వారి దాంపత్య జీవితం సుఖసంతోషాలతో సాగాలని ఆకాంక్షించారు.ఈ సందర్భంగా కేపీ కొండారెడ్డి వధూవరులతో ఆత్మీయంగా మాట్లాడి, కుటుంబ సభ్యులతో కొద్దిసేపు ముచ్చటించారు. వివాహ వేడుకలో పాల్గొన్న బంధుమిత్రులు, రాజకీయ ప్రముఖులు, స్థానిక నాయకులతో ఆయన ఆత్మీయంగా మాట్లాడారు.మార్కాపురం ప్రాంత రాజకీయాల్లో సుదీర్ఘ అనుభవం ఉన్న కేపీ కొండారెడ్డి వివాహ కార్యక్రమానికి హాజరు కావడంతో కుటుంబ సభ్యులు, బంధువులు సంతోషం వ్యక్తం చేశారు.కార్యక్రమం ఆత్మీయ వాతావరణంలో కొనసాగింది.

# వివాహ రిసెప్షన్‌కు హాజరైన జంకే వెంకటరెడ్డి..



**ఏపీ స్టేట్ బ్యూరో / కుందూరు శ్రీనివాసరెడ్డి, ఆగష్టు 24, (ప్రజా ప్రేరణ) :**

మార్కాపురం పట్టణంలోని శ్రీ వేంకటేశ్వర ఫంక్షన్ హాల్‌లో సోమవారం లుంజాల మాలకొండయ్య, హేమలత దంపతుల కుమార్తె స్వాతిలత, వినోద్‌కుమార్‌ల వివాహ స్వాగత వేడుక ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి మార్కాపురం మాజీ ఎమ్మెల్యే, మాజీ ఏపీఐఐసీ చైర్మన్ జంకే వెంకటరెడ్డి హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు.వివాహ స్వాగత వేడుకకు హాజరైన జంకే వెంకటరెడ్డి వధూవరులను కలిసి వారి దాంపత్య జీవితం సుఖసంతోషాలతో కొనసాగాలని ఆకాంక్షించారు. నూతన దంపతులతో ఆత్మీయంగా మాట్లాడి, కుటుంబ సభ్యులకు శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా వివాహ వేడుకకు హాజరైన బంధువులు, మిత్రులు, ఆత్మీయులతో జంకే వెంకటరెడ్డి కొద్దిసేపు ముచ్చటించారు. వధూవరుల కుటుంబ సభ్యులు ఆయనను ఆత్మీయంగా ఆహ్వానించి తమ సంతోషాన్ని పంచుకున్నారు.మార్కాపురం పట్టణంలో జరిగిన ఈ వివాహ స్వాగత వేడుకకు బంధుమిత్రులు, ఆత్మీయులు పెద్ద సంఖ్యలో హాజరై నూతన దంపతులను ఆశీర్వదించారు. కార్యక్రమం ఆత్మీయ వాతావరణంలో కొనసాగింది.

# అప్పుల్లో ఏపీ దూకుడు!..

దేశంలోనే అత్యధికంగా అప్పులు చేసిన రాష్ట్రంగా ఆంధ్రప్రదేశ్..- తొలి నాలుగు నెలల్లోనే రూ.49,134 కోట్ల రుణం..- జూలైలో ఒక్క నెలలోనే రూ.15,521 కోట్ల అప్పు..- రెవెన్యూ లోటూ భారీగానే.. రూ.36,942 కోట్లు..

**ఏపీ స్టేట్ బ్యూరో / కుందురు శ్రీనివాసరెడ్డి, ఆగష్టు 24, (ప్రజా ప్రేరణ) :** అమరావతి: ఆంధ్రప్రదేశ్ అప్పుల భారం మరింత పెరుగుతోంది. 2026--27 ఆర్థిక సంవత్సరానికి సంబంధించి తొలి నాలుగు నెలల ఆర్థిక గణాంకాల్లో రాష్ట్ర ఆర్థిక పరిస్థితిపై ఆందోళన వ్యక్తమవు తోంది. అప్పుల విషయంలో దేశంలోని రాష్ట్రాల్లో ఆంధ్రప్రదేశ్ అగ్రస్థానంలో నిలిచిందని కాగ్ వెల్లడించిన గణాంకాలు స్పష్టం చేస్తున్నాయి. అదే సమయంలో రెవెన్యూ లోటు కూడా భారీగా నమో దైంది. నాలుగు నెలల్లో రూ.49,134 కోట్ల అప్పు,,2026-27 ఆర్థిక సంవ త్సరం ప్రారంభమైన తొలి నాలుగు నెలల్లోనే రాష్ట్ర ప్రభుత్వం రూ.49,134 కోట్ల అప్పు చేసినట్లు కాగ్ గణాంకాలు వెల్లడిస్తున్నాయి.

# న్యాయం కోసం నాలుగు రోజులుగా తల్లి పోరాటం!..

- కుమారుడి మృతికి న్యాయం చేయాలంటూ పాఠశాల ఎదుట నిరసన..
- 120 మందికి పైగా విద్యార్థులతో అనుమతులు లేని వసతి గృహం నిర్వహిస్తున్నారంటూ ఆరోపణ..
- అధికారులు స్పందించకపోవడంపై మౌలాబి ఆవేదన..
- ఎన్ని కేసులు పెట్టినా.. న్యాయం జరిగే వరకు పోరాటం ఆపేది లేదని స్పష్టీకరణ..

**ఏపీ స్టేట్ బ్యూరో / కుందురు శ్రీనివాసరెడ్డి, ఆగష్టు 24, (ప్రజా ప్రేరణ) :**

సింగరాయకొండ: తన కుమారుడు తౌశిక్ మృతికి న్యాయం చేయాలంటూ తల్లి మౌలాబి చేపట్టిన న్యాయపోరాటం నాలుగో రోజుకు చేరింది. ప్రకాశం జిల్లా సింగరాయకొండలోని శ్రీ చైతన్య నవోదయ పాఠశాల ఎదుట ఆమె నిరసన కొనసాగిస్తున్నారు. కుమారుడిని కోల్పోయిన బాధతో పాటు.. న్యాయం కోసం అధికారుల చుట్టూ తిరగాల్సి వస్తోందని ఆమె కన్నీటి పర్యంతమవుతున్నారు.తన కుమారుడు మృతి చెందిన పాఠశాల వసతి గృహంలో సరైన అనుమతులు లేకుండానే 120 మందికి పైగా విద్యార్థులను ఉంచారని మౌలాబి ఆరోపించారు. విద్యార్థుల భద్రతను పట్టించుకోకుండా వసతి గృహం నిర్వహించడం వారి ప్రాణాలతో చెలగాటమాడటమేనని ఆవేదన వ్యక్తం చేశారు.అనుమతులు లేని వసతి గృహాన్ని వెంటనే మూసివేయాలని, నిబంధనలను ఉల్లంఘించిన యాజమాన్యంపై కఠిన చర్యలు తీసుకోవాలని విద్యాశాఖ అధికారులను ఆమె డిమాండ్ చేస్తున్నారు. నా బిడ్డకు జరిగిన అన్యాయం మరే బిడ్డకూ జరగకూడదు,,తన కుమారుడికి జరిగిన అన్యాయం మరో విద్యార్థికి జరగకూడదన్నదే తన పోరాట లక్ష్యమని మౌలాబి చెబుతున్నారు. పాఠశాల, వసతి గృహ నిర్వహణపై సమగ్ర విచారణ జరిపి వాస్తవాలను వెలుగులోకి తీసుకురావాలని కోరుతున్నారు. ఎన్ని కేసులు పెట్టినా వెనక్కి తగ్గను,,న్యాయం కోసం శాంతియుతంగా పోరాటం చేస్తున్న తనపై పాఠశాల యాజమాన్యం ఒత్తిడితో పోలీసులు కేసులు




పెట్టేందుకు ప్రయత్నిస్తున్నారని మౌలాబి ఆరోపించారు. నాపై ఎన్ని కేసులు పెట్టినా భయ పడను. నా కుమారుడికి న్యాయం జరిగే వరకు పోరాటం ఆపను. పాఠశాల ఎదుటి నుంచి కదల ను, అని ఆమె స్పష్టం చేశారు.సామాన్యులకు న్యా యం లేదా?,,సామాన్యుల ప్రాణాలకు విలువ లేదా? న్యాయం కోసం ఎన్ని రోజులు పోరాటం చేయాలి? అధికారులు మమ్మల్ని ఎందుకు పట్టించుకోవడం లేదు?,,అంటూ మౌలాబి ప్రశ్నిస్తున్నారు.కుమారుడి మృతిపై సమగ్ర విచారణ జరిపి బాధ్యులపై చర్యలు తీసుకోవడంతో పాటు, విద్యార్థుల భద్రతకు ముప్పుగా మారే అనుమతులు లేని వసతి గృహాలపై అధికారులు తక్షణమే చర్యలు తీసుకోవాలని ఆమె డిమాండ్ చేస్తున్నారు.నాలుగు రోజులుగా కొనసాగుతున్న తల్లి పోరాటంపై ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందిస్తారా? బాధిత కుటుంబానికి న్యాయం చేస్తారా? అనేది వేచి చూడాలి.

www.prajaprerana.co.in RNI : APTEL/26/A3850
ప్రజా ప్రేరణ న్యూస్
prajaprerana.2026@gmail.com
నిజం | నిష్పక్షపాతం | ప్రజా ప్రేరణ



# వెలిగొండ నిర్వాసితులను రాత్రికి రాత్రే ఖాళీ చేయించడం సరికాదు..






## పరిహారం, పునరావాసం పూర్తయ్యాకే తరలింపు చేపట్టాలి..

## పంటలు, పశువులు, కుటుంబాల పరిస్థితిని పరిగణనలోకి తీసుకోవాలి..

## ఆర్అండ్ఆర్ నిబంధనలు పూర్తిగా అమలు చేయాలి.. నిర్వాసితుల త్యాగాన్ని గౌరవించాలి..

## మార్కాపురం మాజీ ఎమ్మెల్యే, గిద్దలూరు నియోజకవర్గ ఇంచార్జ్ కేపీ నాగార్జున రెడ్డి.

**ఏపీ స్టేట్ బ్యూరో / కుందురు శ్రీనివాసరెడ్డి, ఆగష్టు 24, (ప్రజా ప్రేరణ) :**

వెలుగొండ ప్రాజెక్టు ముంపు ప్రాంతాల్లోని నిర్వాసితులను రాత్రికి రాత్రే ఇళ్లు ఖాళీ చేయించేందుకు ఒత్తిడి చేయడం సరికాదని మార్కాపురం మాజీ ఎమ్మెల్యే, గిద్దలూరు నియోజకవర్గ ఇంచార్జ్ కుందురు నాగార్జున రెడ్డి అన్నారు.లక్ష్మీపురం, కృష్ణ నగర్ గ్రామాల్లోని కుటుంబాలపై అధికారులు, పోలీసులు నిరంతరం ఒత్తిడి చేయడం ఆందోళనకరమన్నారు. పరిహారం, పునరావాసం, పునరావాస స్థలాల కేటాయింపు, మౌలిక వసతులు తదితర అంశాలను పూర్తిస్థాయిలో పరిష్కరించిన తర్వాతే నిర్వాసితులను తరలించాలని స్పష్టం చేశారు.వెలుగొండ ప్రాజెక్టు కోసం తమ ఇళ్లు, భూములు, గ్రామాలను వదులుకుంటున్న నిర్వాసితుల పట్ల ప్రభుత్వం మానవీయ దృక్పథంతో వ్యవహరించాల్సిన అవసరం ఉందన్నారు. ప్రాజెక్టు ద్వారా లక్షలాది మంది ప్రజలకు తాగునీరు, సాగునీరు అందించే లక్ష్యం ఎంత ముఖ్యమో, ఆ లక్ష్యం కోసం త్యాగం చేస్తున్న నిర్వాసితుల జీవితాలను గౌరవంగా పునరావాసం కల్పించడం కూడా అంతే ముఖ్యమని పేర్కొన్నారు.లక్ష్మీపురం, కృష్ణనగర్ గ్రామాల్లో గత కొంతకాలంగా అధికారులు, పోలీసులు ఉదయం నుంచి సాయంత్రం వరకు గ్రామాల్లో ఉండి ఇళ్లు ఖాళీ చేయాలని సూచిస్తున్నారని నిర్వాసితులు చెబుతున్నారని కేపీ నాగార్జున రెడ్డి తెలిపారు. ఎప్పుడు గ్రామం విడిచి వెళ్తారు, ఎప్పుడు ఇళ్లు ఖాళీ చేస్తారంటూ పదేపదే ప్రశ్నించడం వల్ల కుటుంబాల్లో ఆందోళన నెలకొంటోందన్నారు.పునరావాస ప్రక్రియ పూర్తికాకుండా కుటుంబాలను తరలించడం వల్ల వారు కొత్త ప్రాంతంలో ఎలాంటి పరిస్థితుల్లో జీవించాలన్న దానిపై స్పష్టత లేకుండా పోతుందని అన్నారు. ముందుగా ప్రతి కుటుంబానికి అందాల్సిన పరిహారం, పునరావాస ప్రయోజనాలు, ఇంటి స్థలం, మౌలిక వసతులు వంటి అంశాలను పరిష్కరించి, ఆ తర్వాత తగిన సమయం ఇచ్చి తరలింపు చేపట్టాలని కోరారు. భూసేకరణ, పునరావాసానికి సంబంధించిన 2013 నాటి చట్టంలోని నిబంధనలను అధికారులు పూర్తిగా అమలు చేయాలని నాగార్జున రెడ్డి డిమాండ్ చేశారు. ముఖ్యంగా ఆర్అండ్ఆర్ చట్టంలోని క్లాజ్ 38ను పరిశీలించి, దాని ప్రకారం నిర్వాసితులకు కల్పించాల్సిన హక్కులు, సౌకర్యాలు, తరలింపు ప్రక్రియకు సంబంధించిన అంశాలపై స్పష్టత ఇవ్వాలని కోరారు.ఇటీవల జిల్లా కలెక్టర్‌ను కలిసిన సమయంలో కూడా ఈ అంశాన్ని నిర్వాసితుల తరఫున ప్రస్తావించినట్లు తెలిపారు. చట్టంలోని నిబంధనలు ఉన్నప్పుడు వాటిని క్షేత్రస్థాయిలో అమలు చేయకుండా కేవలం ఇళ్లు ఖాళీ చేయాలని ఒత్తిడి చేయడం సరికాదన్నారు. నిర్వాసితుల సమస్యను కేవలం ఇళ్ల ఖాళీ చేయింపుగా చూడకుండా వారి జీవనోపాధితో ముడిపడిన అంశంగా పరిగణించాలని నాగార్జున రెడ్డి సూచించారు. ముంపు ప్రాంతాల్లో పలువురు రైతులు మిర్చి, పత్తి, బొప్పాయి తదితర పంటలు సాగు చేసి ఇప్పటికే పెద్ద మొత్తంలో పెట్టుబడులు పెట్టారని తెలిపారు. పంటలు సాగు చేసిన తర్వాత అకస్మాత్తుగా ఇళ్లు ఖాళీ చేయాలని, విద్యుత్ సరఫరా నిలిపివేస్తామని చెప్పడం వల్ల రైతులు తీవ్రంగా నష్టపోయే పరిస్థితి ఏర్పడుతుందని ఆందోళన వ్యక్తం చేశారు. రైతులు పెట్టిన పెట్టుబడి, పంట నష్టం వంటి అంశాలపై ప్రభుత్వం స్పష్టమైన పరిష్కారం చూపాలని కోరారు.పంట చేతికందే దశలో తరలింపు జరిగితే రైతుల పరిస్థితి మరింత దయనీయంగా మారుతుందని, అందువల్ల ముంపు ప్రాంతాల్లో సాగులో ఉన్న పంటల వివరాలను సేకరించి నష్టాన్ని అంచనా వేసిన తర్వాతే తదుపరి చర్యలు చేపట్టాలని అన్నారు. ముంపు ప్రాంతాల్లో అనేక కుటుంబాలు పశుపోషణపై ఆధారపడి జీవిస్తున్నాయని నాగార్జున రెడ్డి తెలిపారు. కొన్ని కుటుంబాల వద్ద ఐదు, పది, ఇరవై వరకు బర్రెలు, ఇతర పశువులు ఉన్నాయని చెప్పారు.ఒక్కసారిగా ఇళ్లు ఖాళీ చేయాలని చెబితే పశువులను ఎక్కడికి తరలించాలి, వాటికి మేత, నీరు, ఆశ్రయం ఎలా కల్పించాలి అనే అంశాలపై ప్రభుత్వం స్పష్టమైన ప్రణాళిక రూపొందించాల్సి ఉందన్నారు. ఇల్లు ఖాళీ చేయడం అంటే కేవలం ఒక కుటుంబాన్ని మరో ప్రాంతానికి తరలించడం కాదని, పశువులు, వ్యవసాయ పరికరాలు, పంటలు, పిల్లల చదువులు, జీవనోపాధి వంటి అనేక అంశాలు దానితో ముడిపడి ఉంటాయని పేర్కొన్నారు. ప్రాజెక్టులో నీటిని విడుదల చేయాలనే నిర్ణయం ముందుగానే ఉంటే కనీసం ఐదు, ఆరు నెలల ముందే ముంపు ప్రాంతాల ప్రజలకు స్పష్టమైన సమాచారం ఇవ్వాల్సి ఉండేదని కేపీ నాగార్జున రెడ్డి అన్నారు. నీరు వచ్చే అవకాశం ఉన్న తేదీలను ముందుగానే తెలియజేసి, ఆ తర్వాత పంటలు సాగు చేయవద్దని, పశువులను తరలించేందుకు ఏర్పాట్లు చేసుకోవాలని, కుటుంబాల పునరావాసానికి సిద్ధం కావాలని సూచించి ఉంటే ప్రజలు కూడా అందుకు అనుగుణంగా ఏర్పాట్లు చేసుకునే అవకాశం ఉండేదన్నారు. చివరి దశలో ఇళ్లు ఖాళీ చేయాలని ఒత్తిడి చేయడం వల్ల నిర్వాసితులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు. లక్ష్మీపురం, కృష్ణ నగర్‌తో పాటు, గొట్టిపడియా, సుంకేశుల ప్రాంతాల్లోని నిర్వాసితుల సమస్యలను కూడా ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని నాగార్జున రెడ్డి కోరారు. గొట్టిపడియ నిర్వాసితులకు పునరావాస స్థలాల కేటాయింపు వంటి అంశాలు ఇంకా పూర్తికావాల్సి ఉందని, సుంకేశుల ప్రాంతంలో గెజిట్‌లో పేర్లు ఉన్నప్పటికీ అనేక కుటుంబాలకు పరిహారం అందాల్సి ఉందని తెలిపారు. ప్రతి కుటుంబానికి ఏమి అందింది, ఇంకా ఏమి అందాల్సి ఉంది అనే వివరాలను అధికారులు స్పష్టంగా తెలియజేయాలని కోరారు. వెలుగొండ ప్రాజెక్టు పూర్తయితే కనిగిరి, గిద్దలూరు, మార్కాపురం, ఎర్రగొండపాలెం తదితర కరువు ప్రాంతాలకు తాగునీరు, సాగునీరు అందే అవకాశం ఉందని నాగార్జున రెడ్డి అన్నారు. లక్షలాది మంది ప్రజలు ప్రయోజనం పొందడంతో పాటు పెద్ద ఎత్తున సాగు భూములకు నీరు అందనుందని పేర్కొన్నారు. అయితే ఈ ప్రయోజనం కోసం ముంపు ప్రాంతాల కుటుంబాలు తమ ఇళ్లు, భూములు, గ్రామాలు, పశువుల కొట్టాలు, పొలాలు, జీవనోపాధిని వదులుకుంటున్న విషయాన్ని ప్రభుత్వం, ప్రజలు గుర్తించాల్సిన అవసరం ఉందన్నారు. తరతరాలుగా నివసించిన గ్రామాలను వదిలి వెళ్లడం నిర్వాసిత కుటుంబాలకు సాధారణ విషయం కాదని, వారి భావోద్వేగాలను కూడా ప్రభుత్వం పరిగణనలోకి తీసుకోవాలని సూచించాలి. వెలుగొండ ప్రాజెక్టు కోసం భూములు, ఇళ్లు, గ్రామాలను త్యాగం చేస్తున్న కుటుంబాలకు న్యాయం చేయడం కూడా ప్రాజెక్టు నిర్మాణంలో భాగంగానే చూడాలని కేపీ నాగార్జున రెడ్డి అన్నారు. పరిహారం, పునరావాసం, పునరావాస స్థలం, మౌలిక వసతులు, పంటలు, పశువులు, జీవనోపాధికి సంబంధించిన సమస్యలను సమగ్రంగా పరిష్కరించిన తర్వాతే తరలింపు ప్రక్రియ చేపట్టాలని కోరారు. రాత్రికి రాత్రే ఇళ్లు ఖాళీ చేయించడం ద్వారా ప్రాజెక్టు లక్ష్యం నెరవేరదని అన్నారు. నిర్వాసితులకు తగిన సమయం ఇచ్చి, చట్టపరమైన హక్కులను కాపాడుతూ, గౌరవప్రదమైన పునరావాసం కల్పించినప్పుడే అభివృద్ధికి అసలైన అర్థం ఉంటుందని పేర్కొన్నారు. వెలుగొండ నీటితో ప్రయోజనం పొందే ప్రజలకు నీరు అందించడం ఎంత ముఖ్యమో, ఆ నీటి కోసం తమ సర్వస్వాన్ని త్యాగం చేస్తున్న నిర్వాసితులకు న్యాయం చేయడం కూడా అంతే ముఖ్యమన్నారు. నిర్వాసితుల కన్నీళ్లపై కాకుండా, వారి సంతోషంపై వెలిగొండ ప్రాజెక్టు విజయాన్ని నిర్మించాలని కేపీ నాగార్జున రెడ్డి ప్రభుత్వాన్ని కోరారు.



# లుంజల శేఖర్‌కు పరామర్శ..





## ఇంటికి వెళ్లి ఆరోగ్య పరిస్థితిని తెలుసుకున్న డాక్టర్ మంచా నాగమల్లేశ్వరి..

**ఏపీ స్టేట్ బ్యూరో / కుందురు శ్రీనివాసరెడ్డి, ఆగష్టు 24, (ప్రజా ప్రేరణ) :**

మార్కాపురం నియోజకవర్గంలోని, కొండేపల్లి గ్రామానికి చెందిన లుంజల శేఖర్ ఇటీవల మార్కాపురంలో జరిగిన రోడ్డు ప్రమాదంలో తీవ్రంగా గాయపడి, నరసరావుపేటలో శస్త్రచికిత్స చేయించుకుని ప్రస్తుతం ఇంటి వద్ద విశ్రాంతి తీసుకుంటున్నారు. ఈ విషయం తెలుసుకున్న వైఎస్సార్‌సీపీ రాష్ట్ర అధికార ప్రతినిధి డాక్టర్ మంచా నాగమల్లేశ్వరి, ఆమె సోదరుడు మంచా సాయి సోమవారం లుంజల శేఖర్‌ను పరామర్శించారు. కొండేపల్లిలోని ఆయన నివాసానికి వెళ్లిన డాక్టర్ మంచా నాగమల్లేశ్వరి, మంచా సాయి, లుంజల శేఖర్‌ను కలిసి ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. ప్రమాదం జరిగిన తీరు, వైద్యం, శస్త్రచికిత్సకు సంబంధించిన వివరాలను అడిగి తెలుసుకున్నారు. ప్రస్తుతం వైద్యులు సూచించిన విధంగా విశ్రాంతి తీసుకుంటున్నారా, ఆరోగ్యం ఎలా ఉందనే విషయాలను తెలుసుకుని ధైర్యం చెప్పారు. త్వరగా కోలుకుని సంపూర్ణ ఆరోగ్యంతో సాధారణ జీవితం కొనసాగించాలని ఆకాంక్షించారు. ప్రమాదం కారణంగా ఇబ్బందులు ఎదుర్కొంటున్న కుటుంబానికి ఆత్మీయంగా అండగా ఉంటామని తెలిపారు. ఈ పరామర్శ కార్యక్రమంలో మార్కాపురం వైఎస్సార్‌సీపీ నియోజకవర్గ సమాచార హక్కు చట్టం అధ్యక్షుడు ఆషీఫ్ ఖాన్ ఫఠాన్, మార్కాపురం పట్టణ వైఎస్సార్‌సీపీ కార్యదర్శి కుందురు శ్రీనివాస రెడ్డి, మార్కాపురం పట్టణ వైఎస్సార్‌సీపీ సామాజిక మాధ్యమ విభాగం ఉపాధ్యక్షుడు షేక్ అయూబ్ పాల్గొన్నారు. వీరంతా లుంజల శేఖర్ ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకుని, త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. కుటుంబ సభ్యులకు ధైర్యం చెప్పారు.



# త్రిపురాంతకేశ్వరిని దర్శించుకున్న బోడే రామచంద్ర యాదవ్..



**ఏపీ స్టేట్ బ్యూరో / కుందురు శ్రీనివాసరెడ్డి, ఆగష్టు 24, (ప్రజా ప్రేరణ) :**

త్రిపురాంతకం శ్రీ బాల త్రిపురసుందరి దేవి ఆలయాన్ని బీసీవై పార్టీ అధినేత బోడే రామచంద్ర యాదవ్ సోమవారం దర్శించుకున్నారు. ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి, అమ్మవారి ఆశీస్సులు పొందారు. ఈ సందర్భంగా ఆలయానికి వచ్చిన బోడే రామచంద్ర యాదవ్‌కు పార్టీ రాష్ట్ర కార్యనిర్వాహక సభ్యుడు పులిమి ఆత్మారాములు యాదవ్ ఆత్మీయ స్వాగతం పలికారు. అనంతరం ఆయనను శాలువాతో సత్కరించి అభినందనలు తెలిపారు.ఆలయ దర్శనం అనంతరం బోడే రామచంద్ర యాదవ్ కొద్దిసేపు అక్కడి భక్తులతో మాట్లాడారు. ఆలయ విశిష్టత, పూజా కార్యక్రమాల వివరాలను తెలుసుకున్నారు. ఈ సందర్భంగా పార్టీ నాయకులు, కార్యకర్తలు ఆయనను కలిసి పలకరించారు.త్రిపురాంతకం ప్రాంతానికి ఆధ్యాత్మికంగా ఉన్న ప్రత్యేకతను ఈ సందర్భంగా నాయకులు ప్రస్తావించారు. బాల త్రిపురసుందరి దేవి ఆలయ దర్శనం ప్రశాంతమైన వాతావరణంలో సాగింది.అనంతరం బోడే రామచంద్ర యాదవ్ అక్కడి నుంచి బయలుదేరారు.

ప్రజా ప్రేరణ న్యూస్
RNI : APTEL/26/A3850



# మాజీ సైనికులకు 175 గజాల ఇళ్ల స్థలాలు ఇవ్వాలి..





## జై జవాన్, రిటైర్డ్ ఆర్మీ సొసైటీ ఆధ్వర్యంలో నిరసన..

## మానవహారం చేపట్టి బైక్ ర్యాలీ.. ఉప కలెక్టర్‌కు వినతి..

**ఏపీ స్టేట్ బ్యూరో / కుందురు శ్రీనివాసరెడ్డి, ఆగష్టు 24, (ప్రజా ప్రేరణ) :**

మార్కాపురం జిల్లా,మాజీ సైనికులకు జీవో ప్రకారం 175 గజాల ఇళ్ల స్థలాలు కేటాయించాలని డిమాండ్ చేస్తూ మార్కాపురంలో మాజీ సైనికులు, వీరనారీమణులు సోమవారం నిరసన చేపట్టారు. జై జవాన్ సంఘం, రిటైర్డ్ ఆర్మీ సొసైటీ ఆధ్వర్యంలో అమర జవాన్ స్తూపం వద్ద మానవహారం నిర్వహించి తమ డిమాండ్‌ను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లారు. దేశ రక్షణ కోసం సేవలందించిన మాజీ సైనికులకు ప్రభుత్వం గతంలో జారీ చేసిన జీవో ప్రకారం ప్రతి ఒక్కరికీ 175 గజాల ఇళ్ల స్థలం కేటాయించాలని వారు డిమాండ్ చేశారు. ఏళ్ల తరబడి తమకు దక్కాల్సిన ఇళ్ల స్థలాల కోసం అధికారులు, ప్రజాప్రతినిధుల దృష్టికి తీసుకెళ్తున్నప్పటికీ సమస్య పరిష్కారం కాకపోవడంతో నిరసన చేపట్టాల్సి వచ్చిందని తెలిపారు.మార్కాపురంలోని అమర జవాన్ స్తూపం వద్ద మాజీ సైనికులు, వీరనారీమణులు పెద్ద సంఖ్యలో మానవహారంగా నిలబడి నిరసన తెలిపారు. దేశ రక్షణలో సైనికులు చేసిన సేవలను గుర్తించి, వారి సంక్షేమానికి ప్రభుత్వం ప్రాధాన్యం ఇవ్వాలని కోరారు.మాజీ సైనికులకు 175 గజాల ఇళ్ల స్థలాలు కేటాయించే విషయంలో ప్రభుత్వం స్పష్టమైన చర్యలు తీసుకోవాలని, అర్హులైన ప్రతి మాజీ సైనికుడు, వీరనారీమణికి న్యాయం జరిగేలా చూడాలని డిమాండ్ చేశారు.అనంతరం మాజీ సైనికులు, వీరనారీమణులు బైక్ ర్యాలీగా కలెక్టరేట్‌కు చేరుకున్నారు. అక్కడ ఉప కలెక్టర్ పులి శ్రీనివాసరావును కలిసి వినతిపత్రం అందజేశారు.జీవో ప్రకారం అర్హులైన ప్రతి మాజీ సైనికుడు, వీరనారీమణికి 175 గజాల ఇళ్ల స్థలం కేటాయించేలా చర్యలు తీసుకోవాలని కోరారు.తమ సమస్యను జిల్లా ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లి, ప్రభుత్వం నుంచి తగిన నిర్ణయం వచ్చేలా చూడాలని వారు విజ్ఞప్తి చేశారు. మాజీ సైనికుల కుటుంబాల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకుని ఇళ్ల స్థలాల సమస్యను త్వరితగతిన పరిష్కరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో జై జవాన్ సంఘం అధ్యక్షుడు శిలభరి నారాయణరెడ్డి, రిటైర్డ్ ఆర్మీ సొసైటీ అధ్యక్షుడు ఎం.చిన్నయ్య, సంఘం ప్రధాన కార్యదర్శి శేషసాయి, కమిటీ సభ్యులు వెంకటలక్ష్మి, బి.కనకదుర్గ, ఎం.శ్రీనివాసులు, వెంకట్ నారాయణరెడ్డితో పాటు పలువురు మాజీ సైనికులు, వీరనారీమణులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. దేశ సేవలో తమ జీవితాలను అంకితం చేసిన మాజీ సైనికులకు ప్రభుత్వం ఇచ్చిన హామీలు, నిబంధనల మేరకు సంక్షేమ ప్రయోజనాలు అందించాలని వారు కోరారు.175 గజాల ఇళ్ల స్థలాల సమస్యకు త్వరగా పరిష్కారం చూపాలని విజ్ఞప్తి చేశారు.

# నిర్వాసితులకు ముందుగా న్యాయం చేయాలి..






## పునరావాసం పూర్తికాకుండానే నీరు విడుదల చేస్తామంటే ఎలా?..

## ఎమ్మెల్యే తాటిపర్తి చంద్రశేఖర్, మాజీ ఎమ్మెల్యే అన్నా రాంబాబు..

**ఏపీ స్టేట్ బ్యూరో / కుందూరు శ్రీనివాసరెడ్డి, ఆగష్టు 24, (ప్రజా ప్రేరణ) :**

మార్కాపురం జిల్లా, వెలుగొండ ప్రాజెక్టు నిర్వాసితులకు పూర్తిస్థాయిలో న్యాయం చేయకుండా ఈ నెల 30న నీటిని విడుదల చేస్తామని ప్రకటించడం సరికాదని ఎర్రగొండపాలెం ఎమ్మెల్యే తాటిపర్తి చంద్రశేఖర్, మార్కాపురం నియోజకవర్గ వైఎస్సార్సీపీ ఇంచార్జి, గిద్దలూరు మాజీ ఎమ్మెల్యే అన్నా రాంబాబు అన్నారు. ప్రాజెక్టు కోసం తమ ఇళ్లు, భూములు, జీవనోపాధిని త్యాగం చేసిన కుటుంబాల పునరావాసం, పరిహారం పూర్తికాకముందే ముంపు ప్రాంతాలను ఖాళీ చేయించడం అన్యాయమని పేర్కొన్నారు.సోమవారం మార్కాపురం జిల్లా కలెక్టర్ కార్యాలయంలో వెలుగొండ నిర్వాసితుల సమస్యలపై జరిగిన కార్యక్రమంలో ఎమ్మెల్యే తాటిపర్తి చంద్రశేఖర్‌తో కలిసి అన్నా రాంబాబు పాల్గొన్నారు. ఈ సందర్భంగా నిర్వాసితుల సమస్యలను అధికారులు, ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లారు. పరిహారం, పునరావాసం, పునరావాస స్థలాలు, పంటలు, పశువులు తదితర అంశాలపై సమగ్రంగా పరిష్కారం చూపిన తర్వాతే తదుపరి చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు. నిర్వాసితుల బతుకులతో ఆటలాడొద్దు,,వెలుగొండ ప్రాజెక్టు నిర్వాసితుల పట్ల ప్రభుత్వం మానవీయంగా వ్యవహరించాలని అన్నా రాంబాబు కోరారు. ముఖ్యంగా ఎర్రగొండపాలెం నియోజకవర్గ పరిధిలోని అనేక కుటుంబాలు ప్రాజెక్టు నిర్మాణం వల్ల తీవ్రంగా నష్టపోతున్నాయని తెలిపారు.సుంకేశుల ప్రాంతంలో దాదాపు 400 కుటుంబాలకు ఇప్పటికీ పునరావాసం, పునరావాస ప్రయోజనాలు పూర్తిస్థాయిలో అందలేదని పేర్కొన్నారు. ఇలాంటి పరిస్థితుల్లో నీటిని విడుదల చేస్తామని ప్రకటించడం వల్ల నిర్వాసిత కుటుంబాల్లో ఆందోళన నెలకొం దన్నారు. "ముఖ్యమంత్రి .. ముందుగా నిర్వాసితుల సమస్యలను పరిష్కరించండి. వారి హక్కులను కాపాడిన తర్వాతే ప్రాజెక్టు నీటిని విడుదల చేసే చర్యలు చేపట్టాలి" అని కోరారు. వేలాది కుటుంబాల త్యాగం,,వెలుగొండ ప్రాజెక్టు కోసం దాదాపు 8 వేల కుటుంబాలు తమ భూములు, ఇళ్లు, గ్రామాలు, జీవనోపాధిని త్యాగం చేస్తున్నాయని అన్నా రాంబాబు తెలిపారు.దాదాపు రెండు దశాబ్దాలుగా అనేక కుటుంబాలు పరిహారం, పునరావాసం కోసం ఎదురుచూస్తున్నాయని పేర్కొన్నారు. వెలుగొండ ప్రాజెక్టు ఆలోచన ఇప్పటిది కాదని, దశాబ్దాల క్రితమే ఈ ప్రాజెక్టుపై ఆలోచనలు ప్రారంభమయ్యాయని గుర్తుచేశారు. 1996లో శంకుస్థాపన జరిగిందని, అనంతరం వివిధ ప్రభుత్వాల హయాంలో ప్రాజెక్టు రూపకల్పన, నిధుల కేటాయింపు, నిర్మాణ పనులు కొనసాగాయని తెలిపారు.వైఎస్సార్ హయాంలో పనులకు వేగం,,వెలుగొండ ప్రాజెక్టు నిర్మాణంలో అనేక ప్రభుత్వాలు తమ వంతు పాత్ర పోషించాయని అన్నా రాంబాబు అన్నారు. దివంగత ముఖ్య మంత్రి వైఎస్ రాజశేఖరరెడ్డి హయాంలో ప్రాజెక్టుకు పెద్ద ఎత్తున నిధులు కేటాయించి పనులకు వేగం తీసుకొచ్చారని తెలిపారు. భారీ వ్యయంతో ప్రాజెక్టు నిర్మాణ పనులు ముందుకు సాగాయని పేర్కొన్నారు.ప్రస్తుతం ప్రాజెక్టు పూర్తయ్యే దశకు చేరుకున్నప్పటికీ, ప్రాజెక్టు కోసం భూములు, ఇళ్లు త్యాగం చేసిన నిర్వాసిత కుటుంబాల సమస్యలు మాత్రం పూర్తిగా పరిష్కారం కాలేదన్నారు. అభివృద్ధి ఫలాలు అందించే సమయంలో ఆ అభివృద్ధి కోసం త్యాగం చేసిన కుటుంబాలను విస్మరించడం తగదని పేర్కొన్నారు.ముందుగా ఆర్అండ్ఆర్ పూర్తి చేయాలి,,పట్టాలు కలిగిన కుటుంబాలతో పాటు అర్హతకు సంబంధించిన ఆధారాలు ఉన్న ప్రతి కుటుంబానికి న్యాయం చేయాలని ఎమ్మెల్యే తాటిపర్తి చంద్రశేఖర్, అన్నా రాంబాబు కోరారు. అర్హులైన ప్రతి నిర్వాసిత కుటుంబానికి పునరావాస, పునరావాస ప్రయోజనాలను పూర్తిస్థాయిలో అందించాలని డిమాండ్ చేశారు.పునరావాస స్థలాలను కేటాయించి, ఇళ్లు, తాగునీరు, రహదారులు, విద్యుత్, ఇతర మౌలిక వసతులు కల్పించిన తర్వాతే కుటుంబాలను తరలించాలని అన్నారు.పునరావాసం పూర్తికాకుండానే ఇళ్లు ఖాళీ చేయాలని ఒత్తిడి చేయడం వల్ల నిర్వాసితులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు.రైతులు, పశువుల పరిస్థితిని చూడాలి,,ముంపు ప్రాంతాల్లో పంటలు సాగు చేస్తున్న రైతుల పరిస్థితిని కూడా ప్రభుత్వం పరిగణనలోకి తీసుకోవాలని నాయకులు కోరారు. ఇప్పటికే పెట్టుబడులు పెట్టి పంటలు సాగు చేసిన రైతులకు తగిన సమయం ఇవ్వాలని, పంట నష్టంపై స్పష్టమైన పరిష్కారం చూపాలని అన్నారు.అదేవిధంగా పశువులపై ఆధారపడి జీవిస్తున్న కుటుంబాలకు ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేయాలని కోరారు. పశువులను ఎక్కడికి తరలించాలి, వాటికి మేత, నీరు, ఆశ్రయం ఎలా కల్పించాలి అనే అంశాలపై ముందస్తు ప్రణాళిక లేకుండా కుటుంబాలను ఖాళీ చేయించడం సరికాదన్నారు.నిర్వాసితుల కన్నీళ్లపై అభివృద్ధి వద్దు,,వెలుగొండ ప్రాజెక్టు ద్వారా లక్షలాది మంది ప్రజలకు తాగునీరు, సాగునీరు అందాల్సిన అవసరం ఉందని అన్నా రాంబాబు తెలిపారు. ప్రాజెక్టు ద్వారా కరువు ప్రాంతాలకు నీరు అందడం ప్రజలకు ఎంతో అవసరమని పేర్కొన్నారు.అయితే ఆ నీటి కోసం తమ సర్వస్వాన్ని త్యాగం చేస్తున్న వేలాది నిర్వాసిత కుటుంబాల కన్నీళ్లను ప్రభుత్వం పట్టించుకోకుండా ముందుకు వెళ్లకూడదన్నారు. ప్రాజెక్టు ప్రయోజనాలతో పాటు నిర్వాసితుల హక్కులను కూడా సమానంగా గౌరవించాలని సూచిం చారు. "వెలుగొండ నీళ్లు ప్రజలకు కావాలి. కానీ నిర్వాసితుల కన్నీళ్ల మీద కాదు. ప్రాజెక్టు కోసం త్యాగం చేసిన కుటుంబాలకు ముందుగా న్యాయం చేయాలి. పూర్తి స్థాయిలో పునరావాసం, పరిహారం అందించి, వారి జీవనోపాధికి భరోసా కల్పిం చిన తర్వాతే నీటి విడుదలపై ముందుకు వెళ్లాలి" అని తాటిపర్తి చంద్రశేఖర్, అన్నా రాంబాబు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.నిర్వాసితుల సమస్యలను వెంటనే పరిష్కరించి, వారికి గౌరవప్రదమైన పునరావాసం కల్పించాలని వారు కోరారు.



# ఆత్మానంద స్వామి ఆలయంలో ఆధ్యాత్మిక సందడి..

## ప్రత్యేక పూజల్లో పాల్గొన్న పీఎల్‌పీ యాదవ్, విజయవర్ధన్ యాదవ్..



**ఏపీ స్టేట్ బ్యూరో / కుందురు. శ్రీనివాసరెడ్డి, ఆగష్టు 24, (ప్రజా ప్రేరణ) :**

ఎర్రగొండపాలెం: మండలంలోని బోయలపల్లి గ్రామంలో కొలువై ఉన్న మహిమాన్వితమైన శ్రీ ఆత్మానంద స్వామి వారి ఆలయంలో ప్రత్యేక పూజా కార్యక్రమాలు భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయానికి వచ్చిన పలువురు నాయకులు, ప్రజాప్రతినిధులు స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు.ఆలయ కమిటీ అధ్యక్షుడు ఆంజనేయులు చౌదరి, బీసీవై పార్టీ ఎర్రగొండపాలెం నియోజకవర్గ బాధ్యుడు ఆత్మారాములు యాదవ్, ఆర్టీసీ కార్మిక సంఘం నాయకులు చేతుల శ్రీనివాస్ యాదవ్, కాసయ్య యాదవ్ ఆధ్వర్యంలో ఆలయ పూజా కార్యక్రమాలు నిర్వహించారు.ఈ సందర్భంగా వైఎస్సార్‌సీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పీఎల్‌పీ యాదవ్, బీసీవై పార్టీ మార్కాపురం నియోజకవర్గ బాధ్యుడు, న్యాయవాది యరగొర్ల విజయవర్ధన్ యాదవ్ ఆలయానికి చేరుకుని శ్రీ ఆత్మానంద స్వామివారిని దర్శించుకున్నారు. ఆలయ అర్చకులు వారికి స్వామివారి ప్రత్యేక పూజలు నిర్వహించి తీర్థప్రసాదాలు అందజేశారు.స్వామివారి దర్శనం అనంతరం ఆలయ కమిటీ సభ్యులు పీఎల్‌పీ యాదవ్, విజయవర్ధన్ యాదవ్‌లకు ఆలయ మర్యాదలు నిర్వహించారు. స్వామివారి ఆశీస్సులు ప్రజలందరిపై ఉండాలని వారు ఆకాంక్షించారు. గ్రామంలో ఆధ్యాత్మిక వాతావరణం నెలకొనడంతో భక్తులు పెద్ద సంఖ్యలో ఆలయానికి తరలివచ్చారు.ఈ సందర్భంగా ఆలయ అభివృద్ధి, భక్తులకు కల్పించాల్సిన సౌకర్యాలు, పూజా కార్యక్రమాల నిర్వహణ తదితర అంశాలపై నాయకులు ఆలయ కమిటీ సభ్యులతో మాట్లాడారు. శ్రీ ఆత్మానంద స్వామివారి ఆలయం గ్రామ ప్రజలకు విశ్వాసానికి ప్రతీకగా నిలుస్తోందని పేర్కొన్నారు.5

# ఎమ్మెల్యే తాటిపర్తి చంద్రశేఖర్‌కు చిరు సన్మానం..

## మర్యాదపూర్వకంగా కలిసిన సిరాజ్..

## కుందూరు శ్రీనివాసరెడ్డి, షేక్ అయూబ్ అలీ..





**ఏపీ స్టేట్ బ్యూరో / కుందూరు శ్రీనివాసరెడ్డి, ఆగష్టు 24, (ప్రజా ప్రేరణ) :**

మార్కాపురం జిల్లా,ఎర్రగొండపాలెం ఎమ్మెల్యే తాటిపర్తి చంద్రశేఖర్‌ను రాష్ట్ర వైఎస్సార్‌సీపీ మున్సిపల్ విభాగం ప్రధాన కార్యదర్శి సిరాజ్ సోమవారం మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే చంద్రశేఖర్‌కు చిరు సన్మానం చేసి, ఆత్మీయంగా అభినందనలు తెలిపారు.సిరాజ్‌తో పాటు కుందూరు శ్రీనివాసరెడ్డి, షేక్ అయూబ్ అలీ ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే చంద్రశేఖర్‌ను శాలువాతో సత్కరించి, అందజేసి అభినందనలు తెలిపారు. అనంతరం కొద్దిసేపు ఆత్మీయంగా ముచ్చటించారు.ఎమ్మెల్యే చంద్రశేఖర్‌ను కలిసిన సందర్భంగా సిరాజ్, కుందూరు శ్రీనివాసరెడ్డి, షేక్ అయూబ్ అలీ ఆయనను ఆత్మీయంగా పలకరించారు. వివిధ సామాజిక అంశాలపై పరస్పరం మాట్లాడుకున్నారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే చంద్రశేఖర్ సిరాజ్, కుందూరు శ్రీనివాసరెడ్డి, షేక్ అయూబ్ అలీలతో ఆత్మీయంగా మాట్లాడారు. కార్యక్రమం స్నేహపూర్వక వాతావరణంలో కొనసాగింది.

PRAJA PRERANA ,APTEL/26/A3850,Registration Number TELUGU DAILYKUNDURU SRINIVASA REDDY Publisher 9000449821 D NO 1-145-B, NOORANI MASEED, RTC BUS STATION BACK SIDE, PRAKASAM, ANDHRA Address PRADESH - 523316.D NO 1-145-B, NOORANI MASEED, RTC BUS STATION BACK SIDE, MARKAPUR,Place of Publication PRAKASAM, ANDHRA PRADESH - 523316.MADDINENI NAGESWARA RAOP rinter BUILD-ING NO. 1-17-18, SVN COLONY, GUNTUR, ANDHRA PRADESH - 522006. Address : SUNDAY PRINTING PRESS Printing Press (Name & Address) DOOR NO 1-94, KONETI BAZAR, PRAKASAM, ANDHRA PRADESH - 523316. KUNDURU SRINIVASA REDDY Owner D NO 1-145-B, NOORANI MASEED, RTC BUS STATION BACK SIDE, PRAKASAM, ANDHRAPRDESH